
# సాక్షి
## డా. బి ఆర్ అంబేడ్కర్ కోనసీమ
బుధవారం | 24 | మే | 2023



**మిగులు జలాల విడుదల**

ధవళేశ్వరం:కాటన్ బ్యారేజీ నుంచి మంగళవారం 12,298 క్యూసెక్కుల మిగులు జలాలను సముద్రంలోకి విడుదల చేశారు. బ్యారేజీ వద్ద 10.50 అడుగులకు నీటి మట్టం చేరింది.



**లక్ష్యసాధనలో పట్టునాయక్**

పట్టుదల, ప్రణాళిక ఉంటే ఏదైనా సాధించవచ్చునని తరుణ్ పట్నాయక్ నిరూపించాడు. సివిల్స్‌లో 33వ ర్యాంకు సాధించి ఐఏఎస్‌గా తన కలను సాకారం చేసుకున్నాడు.

8లో

గరిష్ఠం/కనిష్ఠం
41.0°/26.0°

| | గరిష్ఠం | కనిష్ఠం |
|---|---|---|
| రాజమహేంద్రవరం | 41.0 | 26.0 |
| కాకినాడ | 35.6 | 23.3 |
| అమలాపురం | 38.0 | 28.0 |

# గోదారి తీరాన.. విద్యాదీవెన



- జగనన్న విద్యాదీవెన రెండో విడతకు నేడు సీఎం శ్రీకారం
- ప్రారంభానికి కొవ్వూరుకు రానున్న జగన్
- పునర్విభజన తరువాత తొలి అధికారిక పర్యటన
- ఉమ్మడి తూర్పులో ఎన్నో పథకాలకు అంకురార్పణ

**ఉమ్మడి తూర్పులో విద్యాదీవెన లబ్ధి**

| కేటగిరి | విద్యార్థులు | లబ్ధి మొత్తం |
|---|---|---|
| బీసీ | 1,59,693 | రూ.212,27,85,131 |
| దివ్యాంగులు | 97 | రూ.11,80,863 |
| ఈబీసీ | 47,442 | రూ.115,61,62,084 |
| కాపు | 31,337 | రూ.71,19,89,667 |
| మైనార్టీలు | 10,212 | రూ.14,42,14,389 |
| ఎస్సీ | 83,113 | రూ.103,20,15,448 |
| ఎస్టీ | 14,428 | రూ.17,26,71,584 |



ఏర్పాట్ల పరిశీలనలో మంత్రులు వనిత, వేణు, జెడ్పీ చైర్మన్ వేణుగోపాలరావు, ఎమ్మెల్యేలు రాజా, శ్రీనివాసనాయుడు, హౌసింగ్ చైర్మన్ దొరబాబు, షర్మిలారెడ్డి తదితరులు

**సాక్షిప్రతినిధి, కాకినాడ:** పేదల తలరాతలు మారాడం విద్య ద్వారానే సాధ్యం. తాను నమ్మిన ఈ సిద్ధాంతాన్ని నిజం చేసి చూపించిన సంక్షేమ సారథి గోదావరి గట్టుకు వస్తున్నారు. ఇప్పుడు నడుస్తోన్న విద్యా సంవత్సరంలో విద్యాదీవెన రెండో విడత త్రైమాసిక నిధులను విద్యార్థుల తల్లుల ఖాతాల్లో బటన్ నొక్కి జమ చేసేందుకు ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి బుధవారం కొవ్వూరు రానున్నారు. నాలుగేళ్ల సంక్షేమ పాలనతో పేదల పెన్నిధిగా జగన్ ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారు. అందునా గోదావరి ఇరువైపులా ఆయనపై ఉన్న అభిమానం ఎప్పుడూ పర్యటనల్లో ప్రస్ఫుటమవుతూనే ఉంది. ఇప్పుడు మరోసారి ఆయన అడుగులో అడుగువేసి మద్దతు తెలియజేసేందుకు కొవ్వూరు తరలేందుకు ప్రజలు సిద్ధపడుతున్నారు. తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరులో రాష్ట్ర వ్యాప్తంగా పేద, మధ్యతరగతి కుటుంబాల్లోని విద్యార్థుల ఉన్నతికి ఇచ్చిన మాట ప్రకారం విద్యాదీవెన కార్యక్రమాన్ని కొనసాగించేందుకు వస్తున్నారు.

**పాదయాత్రలో చూసి...**

పేదరికం కారణంగా విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని నాడు ప్రతిపక్ష నేతగా గమనించారు. పాదయాత్రలో కళ్లారా చూసి చలించిపోయారు. దీంతో జగన్ ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని తీసుకువచ్చారు. నాడు మహానేత వైఎస్ హయాంలో పటిష్టంగా అమలుచేసిన ఈ పథకం ద్వారా పేదల కుటుంబాల్లో విద్యార్థులు ఇంజినీర్లు, డాక్టర్లుగా గౌరవప్రదమైన స్థానాల్లో నిలబడ్డారు. మహానేత హఠాన్మరణం తరువాత పాలకులు అటకెక్కించిన ఈ పథకాన్ని తిరిగి ప్రారంభించి జగన్ ఎంతోమంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపారు. పేదలకు విద్యను దగ్గర చేయాలనే సంకల్ప బలంతో క్రమం తప్పకుండా జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన పథకాలను అమలు చేస్తున్నారు. విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాల్లో ఏటా నగదు జమ చేస్తూ వస్తున్నారు. ఈ రెండు పథకాలను అందిపుచ్చుకున్న ఎంతోమంది ఉన్నత స్థానాలకు చేరుకున్నారు. కాకినాడ జిల్లా పిఠాపురంలో కాపునేస్తం, తూర్పుగోదావరి జిల్లా కేంద్రం రాజమహేంద్రవరంలో వైఎస్సార్ చేయూత, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఐ.పోలవరం మండలం మురమళ్లలో మత్స్యకార భరోసా, కాకినాడ జిల్లా కరపలో సచివాలయాలు, నియోజకవర్గ కేంద్రం పి.గన్నవరంలో పాఠశాలల అభివృద్ధికి 'నాడు-నేడు'..ఇలా పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోనే శ్రీకారం చుట్టారు. ఈసారి కొవ్వూరు వేదికగా విద్యాదీవెనతో విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేయాలనే సంకల్పాన్ని కొనసాగించేందుకు వస్తున్నారు. సీఎం పర్యటన ఏర్పాట్లను మంత్రులు తానేటి వనిత, వేణు, ఎంపీ భరత్‌రామ్, జెడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, కలెక్టర్ కె.మాధవీలత, ఎస్పీ సుధీర్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యేలు జక్కంపూడిరాజా, శ్రీనివాసులునాయుడు పరిశీలించారు.

### విద్యను ప్రోత్సహిస్తోన్న సీఎం



ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పేద విద్యార్థులు చదువుకోవాలనే లక్ష్యంతో ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారు. అందులో విద్యాదీవెన చాలా విలువైనది. మా అమ్మాయి దాస్యం చరిష్మా బి ఫార్మసీ మొదటి సవత్సరం చదువుతోంది. మాది మధ్య తరగతి కుటుంబం. విద్యాదీవెన వస్తుందని కళాశాల యాజమాన్యం చెప్పడం వల్లే మా అమ్మాయిని చదివిస్తున్నాను. మొదటి ఏడాది రూ.41వేలు వేశారు. రెండవ ఏడాది కూడా వేస్తున్నారు.

– దాసం సుజాత, విద్యార్థిని తల్లి, తాళ్లపూడి మండలం

### నా లాంటి నిరుపేదలకు వరం



నిరుపేద కుటుంబాల్లోని విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకునేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన విద్యాకానుక ఎంతో ఉపయోగపడుతోంది. నాలాంటి నిరుపేద విద్యార్థులు కార్పొరేట్ స్థాయిలో చదువుకునేందుకు విద్యాదీవెన చేయూతనిచ్చింది. విద్యాదీవెనతోనే ఇంజినీరింగ్ సెకండియర్ పూర్తి చేశాను. ఏ యేడాదికి ఆ యేడాది విద్యాదీవెన ద్వారా రూ.35వేలు సీఎం మా అమ్మ ఖాతాకు జమ చేస్తున్నారు. – ఉందుర్తి జయసూర్య, ఇంజినీరింగ్ విద్యార్థి, కె.పెదపూడి, అంబాజీపేట మండలం,

### పకడ్బందీగా ఏర్పాట్లు

**కొవ్వూరు:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి బుధవారం కొవ్వూరు రానున్నారు. జగనన్న విద్యాదీవెన రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో ఆయన పాల్గొంటారు. సీఎం పర్యటన సందర్భంగా పట్టణంలో పండగ వాతావరణం నెలకొంది. హెలిప్యాడ్ నుంచి బహిరంగ సభ ప్రాంగణం వరకు(2.1కి.మీటర్లు పొడవునా) పార్టీ తోరణాలు,ఫ్లెక్సీ బ్యానర్లతో అలకరించారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని రోడ్‌షో మార్గంలో ప్రతీ వంద మీటర్లకు ఒకచోట తాగునీరు, మజ్జిగ ప్యాకెట్లు అందజేయనున్నారు. పది ప్రాంతాల్లో టెంట్లు వేశారు. సభ ప్రాంగణంలో ఐదు వైద్యశిబిరాలు, మందులు సిద్ధం చేశారు. ముఖ్యమంత్రి పర్యటనకు 1,600 మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ఏలూరు రేంజ్ డీఐజీ, జిల్లా ఎస్పీతో పాటు నలుగురు అడిషనల్ ఎస్పీలు, 13 మంది డీఎస్పీలు, 45 మంది సీఐలు, 100 మంది ఎస్సైలు విధులను పర్యవేక్షిస్తారు.



సభా వేదిక వద్ద బందోబస్తుపై చర్చిస్తున్న పోలీస్ అధికారులు

**సీఎం పర్యటన ఇలా...**

- ఉదయం 9.20 గంటలకు కొవ్వూరులోని హెలిప్యాడ్‌కు చేరుకుంటారు.
- 9.30 గంటలకు బైపాస్ రోడ్డులో బుద్ధుడు జంక్షన్ వద్ద హెలిప్యాడ్ నుంచి రోడ్ షో ప్రారంభం అవుతుంది.
- 9.40 గంటలకు సభా ప్రాంగణానికి చేరుకుంటారు.
- 9.45 నుంచి 11.15 గంటల వరకు కార్యక్రమం..బహిరంగ సభ
- 11.30 గంటలకు హెలిప్యాడ్‌కు చేరుకుంటారు.
- 12.05 గంటలకు తాడేపల్లికి పయనం

**ట్రాఫిక్ మళ్లింపు ఇలా..**

- ఏలూరు వైపు నుంచి బహిరంగ సభకు వచ్చే వాహనాలను బైపాస్ రోడ్డులో ఏసీఆర్ లాడ్జి మీదుగా లోపలికి అనుమతిస్తారు.
- రోడ్డు-కం-రైలు వంతెన మీదుగా వచ్చే వాహనాలను బైపాస్ రోడ్డు.. రైల్వే స్టేషన్ మీదుగా సభా ప్రాంగణం వైపు పంపిస్తారు.
- తాళ్లపూడి వైపు నుంచి వచ్చే వాహనాలను బైపాస్ రోడ్డులో ఏసీఆర్ లాడ్జి మీదుగా నందమూరు రోడ్డు నుంచి సభ ప్రాంగణం వైపు పంపిస్తారు.
- గామన్ ఇండియా బ్రిడ్జి మీదుగా వచ్చే వాహనాలు కూడా బైపాస్ రోడ్డులో లోపలికి అనుమతిస్తారు.
- చాగల్లు, నందమూరు, వేములూరు, నిడదవోలు వైపు నుంచి వచ్చే వాహనాలను బైపాస్ రోడ్డు మీదుగా రైల్వే స్టేషన్ వైపు పంపిస్తారు.
- ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు పట్టణంలోకి భారీ వాహనాలు,సరుకు రవాణా వాహనాలను అనుమతించరు.
- ఉదయం 11గంటల నుంచి రోడ్డు-కం-రైలు వంతెన,ధవళేశ్వరం ఆనకట్ట రోడ్డులో వన్‌వే అమలులో ఉంటుంది.

**ఎనిమిది చోట్ల పార్కింగ్**

వివిధ జిల్లాల నుంచి తరలివచ్చే పార్టీ శ్రేణులు, విద్యార్థుల వాహనాల కోసం పట్టణంలో వివిధ ప్రాంతాల్లో పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేసినట్లు కొవ్వూరు డీఎస్పీ వీఎస్ఎన్ వర్మ తెలిపారు. ముందుగా వచ్చే వాహనాలను సభా ప్రాంగణంలో సమీపంలో హరితా గ్రీన్ సిటీ ప్రాంగణంలో పార్కింగ్ చేసుకోవచ్చు. సభ ప్రాంగణం సమీపంలోని లేఅవుట్స్‌ను కార్లు,బస్సుల పార్కింగుకు కేటాయించారు. నందమూరు రోడ్డుకు ఇరువైపులా లేఅవుట్స్‌ను వాహనాల పార్కింగుకు కేటాయించారు. రాజమహేంద్రవరం వైపు నుంచి వచ్చే వాహనాలు గోష్పాదక్షేత్రం, సంస్కృత పాఠశాల ప్రాంగణం, ఎక్కువైతే బైపాస్ రోడ్డు మార్గంలో ఒకవైపు పార్కింగ్ చేయిస్తామన్నారు. వీవీఐపీలకు ఎల్-1 వాహనదారులకు హెలిప్యాడ్ సమీపంలో హోండా షోరూమ్ వెనుక వైపు పార్కింగ్ కేటాయించారు. బైపాస్ రోడ్డు మార్గంలో హోలీ ఏంజెల్స్ సమీపంలోని ఖాళీ స్థలాలను పార్కింగ్‌కి వినియోగిస్తామన్నారు.

### న్యూస్‌రీల్

**సుబ్రహ్మణ్యేశ్వరునికి వెండి పానవట్టం బహూకరణ**



పుల్లేటికుర్రులో సుబ్రహ్మణ్యేశ్వరునికి అలంకరించిన వెండి పానవట్టం

**అంబాజీపేట:** సర్వేజనా సుఖినోభవంతు ట్రస్టు ఆధ్వర్యంలో పుల్లేటికుర్రు గ్రామంలో వేంచేసి యున్న శ్రీ వల్లీ దేవసేన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారికి వెండి పానవట్టమును మంగళవారం బహూకరించారు. సుమారు నాలుగున్నర కిలోల వెండితో పానవట్టము తొడుగును చేయించినట్లు ట్రస్ట్ చైర్మన్ అయ్యగారి వ్యాఘ్రేశ్వర సతీష్ రాజు, కార్యదర్శి పొన్నాడ విశ్వనాథరాజు, వక్కలంక రాధాకృష్ణ తెలిపారు. వేద పండితులు పుల్లేటికుర్తి లింగయ్య, వెలవలపల్లి వ్యాఘ్రి, వెలవలపల్లి సుబ్రహ్మణ్యంలచే నవ గ్రహ శాంతి హోమ సంప్రోక్షణ నిర్వహించారు. అనంతరం వెండి పానవట్టం అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు.

## నేటి నుంచి ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు

- 14,257 మంది విద్యార్థులు.. 27 కేంద్రాలు
- నిమిషం ఆలస్యమైన నో ఎంట్రీ



పరీక్షా కేంద్రంలో సిటింగ్ ఏర్పాట్లు చూస్తున్న అధ్యాపకులు

**రాయవరం:** ఇంటర్మీడియెట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు బుధవారం జిల్లావ్యాప్తంగా ప్రారంభం కానున్నాయి. ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను యంత్రాంగం చేసింది. జిల్లాలో 14,257 మంది విద్యార్థులు 27 పరీక్షా కేంద్రాల్లో రాయనున్నారు. వీరిలో ఫస్టియర్ జనరల్ 8,107, ఒకేషనల్ 1,071 మంది ఉన్నారు. సెకండియర్ జనరల్ విద్యార్థులు 4,105, ఒకేషనల్ 974 మంది హాజరు కానున్నారు. 10 ప్రభుత్వ, రెండు ఎయిడెడ్, 15 ప్రైవేటు జూనియర్ కళాశాలల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్షల నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నారు. కళాశాలల్లో పరీక్షలు తప్పిన, బెటర్‌మెంట్ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించిన విషయం విదితమే.

**నిమిషం ఆలస్యమైన నో ఎంట్రీ**

విద్యార్థి ఒక నిమిషం ఆలస్యంగా వచ్చినా పరీక్షా కేంద్రంలోకి అనుమతించరు. జూన్ 1వ తేదీ వరకు జరిగే పరీక్షలు ఫస్టియర్ విద్యార్థులకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, సెకండియర్ వారికి మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు జరగనున్నాయి. విద్యార్థులు వారికి కేటాయించిన కేంద్రానికి అరగంట ముందుగా చేరుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి సిబ్బందిని నియమించారు. 27 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 27 మంది డిపార్ట్‌మెంటల్ అధికారులు, 27 మంది కస్టోడియన్లను నియమించారు. 14 స్టోరేజ్ పాయింట్లలో ప్రశ్నపత్రాలను భద్రపర్చారు. డీవీఈవో, హైపవర్ కమిటీ, సిట్టింగ్, రెండు ఫ్లయింగ్ స్క్వాడ్స్‌ను ఏర్పాటు చేశారు. ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు డీవీఈవో ఎస్‌వీవీ సత్యనారాయణరెడ్డి 'సాక్షి'కి తెలిపారు. సీసీ కెమెరాల నిఘాలో పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

# సామాజిక న్యాయమే ధ్యేయం

- మంత్రి వేణుగోపాలకృష్ణ
- రాజోలు మార్కెట్ కమిటీ అభినందన సభ



మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ దంపతులను సత్కరిస్తున్న మంత్రి వేణు, ఎంపీ బోస్, ఇతర నాయకులు

**రాజోలు/పి.గన్నవరం:** బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాంగపరమైన పదవులు ఇచ్చి సామాజిక న్యాయం చేయడం, సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పేదరికాన్ని నిర్మూలించడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని సమాచారశాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు. రాజోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ అభినందన సభ పి.గన్నవరం మండలం చాకలిపాలెంలో కృష్ణబాలాజీ ఫంక్షన్ హాలులో మంగళవారం జరిగింది.ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు అధ్యక్షతన జరిగిన అభినందన సభలో ముఖ్యఅతిథులుగా మంత్రి వేణుగోపాలకృష్ణ, వైఎస్సార్ సీపీ రీజనల్ కో-ఆర్డినేటర్, రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్‌చంద్రబోస్ పాల్గొన్నారు. మంత్రి వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ పార్టీ కోసం కష్టించి పనిచేసే ప్రతి కార్యకర్తను వైఎస్సార్ సీపీ గుర్తిస్తుందన్నారు. రానున్న ఎన్నికల్లో మళ్లీ సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డినే విజయపథం వైపు నడిపించాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. ఆ దిశగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్‌చంద్రబోస్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో విద్య, వైద్య, వ్యవసాయ రంగాలకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రాధాన్యం ఇచ్చి అనేక పథకాలను అమలు చేస్తున్నారన్నారు. రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు, ఎమ్మెల్సీలు కుడిపూడి సూర్యనారాయణరావు, బొమ్మి ఇజ్రాయేల్, పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు తదితరులు నూతన కమిటీని అభినందిస్తూ మాట్లాడారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ గుబ్బల రోజారమణి, వైఎస్సార్ సీపీ నాయకుడు గుబ్బల మనోహర్ దంపతులను, వైస్ చైర్మన్ సుంకర వెంకట సత్యప్రసాద్ (బాబ్జి), కమిటీ డైరెక్టర్లను మంత్రి వేణు, ఎంపీ సుభాష్‌చంద్రబోస్ ఘనంగా సత్కరించారు. మార్కెట్ కమిటీ అభినందన సభను విజయవంతం చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు చైర్‌పర్సన్ రోజారమణి కృతజ్ఞతలు తెలిపారు. జెడ్పీటీసీ సభ్యురాలు మట్టా శైలజ, రాష్ట్ర దృశ్య కార్పొరేషన్ డైరెక్టర్లు బొమ్మిడి నాగలక్ష్మి, కోటిపల్లి ఏస్తేరురాణి, నైనాల సత్యవాణి, జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు కటకంశెట్టి ఆదిత్య పాల్గొన్నారు.

# ఆణిముత్యాలకు అండదండలు

- ప్రతిభ కనబర్చిన పది, ఇంటర్ విద్యార్థులకు నగదు పురస్కారాలు
- దేశంలో కనీవినీ ఎరుగని రీతిలో జగన్ ప్రభుత్వం నిర్ణయం
- 25న నియోజకవర్గ స్థాయిలో, 27న జిల్లా స్థాయిలో, 31న రాష్ట్ర స్థాయిలో టాపర్స్‌కు సత్కారం
- పదవ తరగతిలో 31 మంది, ఇంటర్‌లో 32 మంది విద్యార్థులకు అవకాశం

**కొత్తపేట/రాయవరం:** ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుకుని పదవ తరగతి, ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను 'జగనన్న ఆణిముత్యాలు' (స్టేట్ బ్రిలియన్స్ అవార్డ్స్) పేరిట నగదు పురస్కారాలతో సత్కరించనున్నారు. ఆ మేరకు పాఠశాల విద్యాశాఖ ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది.

**విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలు**

రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచీ విద్యారంగంలో పలు మార్పులు తీసుకువచ్చింది. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను నాడు - నేడు పేరుతో అభివృద్ధి చేసింది. విద్యార్థులకు సకల సౌకర్యాలూ కల్పించింది. ఏటా జగనన్న విద్యాకానుక కింద స్కూల్ బ్యాగ్, మూడు జతల యూనిఫారాలు, షూస్, టై, బుక్స్ అందిస్తోంది. ప్రతీ ఒక్కరూ చదువుకోవాలనే లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలల్లోనే కాక ప్రైవేట్ పాఠశాలల్లో చదువుకునే పేద, మధ్యతరగతి విద్యార్థులకు ప్రోత్సాహంగా అమ్మ ఒడి పథకం అమలు చేస్తోంది. 8వ తరగతి విద్యార్థులకు బైజూస్ కంటెంట్‌తో ట్యాబ్‌లు ఇచ్చింది. విద్యార్థుల సంపూర్ణ ఆరోగ్యమే ధ్యేయంగా ప్రత్యేక మెనూతో మధ్యాహ్న భోజనం అందిస్తోంది. విద్యార్థుల్లో పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు రాగి జావ అందిస్తోంది. తాజాగా విద్యలో నాణ్యత, విద్యార్థుల్లో పోటీతత్వం పెంపొందించేందుకు, తద్వారా వారిలో ప్రతిభను ప్రోత్సహించేందుకు 'జగనన్న ఆణిముత్యాలు' పేరుతో మరో వినూత్న కార్యక్రమం అమలు చేస్తోంది. ఈ ఏడాది ఏప్రిల్ నెలలో జరిగిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో మొదటి మూడు స్థానాలు సాధించిన ప్రతిభావంతులైన విద్యార్థులను, మార్చిలో జరిగిన ఇంటర్మీడియెట్ పరీక్షల్లో గ్రూపుల వారీగా అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఈ అవార్డులకు ఎంపిక చేసి 'జగనన్న ఆణిముత్యాలు' అవార్డులతో ప్రభుత్వం సత్కరించనుంది. వారికి మూడు స్థాయిల్లో నగదు పురస్కారం, మెడల్, మెరిట్ సర్టిఫికెట్ అందించనుంది. సంబంధిత విద్యాసంస్థలకు మెమెంటో, హెచ్ఎంలు, పేరెంట్స్‌ను కూడా సత్కరించనుంది.

మార్కుల ఆధారంగా పదో తరగతిలో జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో నియోజకవర్గ స్థాయి మొదటి మూడు స్థానాల్లో 24 మంది, జిల్లా స్థాయిలో 13 మంది విద్యార్థులు ఉన్నారు. ఇంటర్మీడియెట్‌లో గ్రూపుల వారీగా టాప్ - 1 ర్యాంక్‌లు సాధించిన వారు నియోజకవర్గ స్థాయిలో 28 మంది, జిల్లా స్థాయిలో నలుగురు ఉన్నారు.



జిల్లా స్థాయి టాపర్‌ను అందించిన జెడ్పీ ఉన్నత పాఠశాల

**ఆరోగ్యకరమైన పోటీ**



ప్రభుత్వం ప్రతిభ చూపిన విద్యార్థులను గుర్తించి నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలో సత్కరించడం శుభ పరిణామం. విద్యార్థుల్లో ఆరోగ్యకరమైన పోటీ పెరుగుతుంది. ఇప్పుడు ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలల వైపు చూసేలా ఉంది. నియోజవర్గ, జిల్లా స్థాయిలో కార్యక్రమాల నిర్వహణకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం.


– ఎం.కమలకుమారి, జిల్లా విద్యాశాఖాధికారిణి, అమలాపురం

**రేపటి నుంచి సత్కారాలు**

అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో గురువారం ఉత్తమ విద్యార్థులను సత్కరించనున్నారు. ప్రతీ నియోజకవర్గంలో మూడు, నాలుగు మండలాలు ఉండగా అందరికీ అనువైన మండల కేంద్రంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తారు. పదవ తరగతి టాపర్లలో మొదటి స్థానం సాధించిన విద్యార్థులకు రూ.15 వేలు, రెండో స్థానానికి రూ.10 వేలు, మూడో స్థానం విద్యార్థులకు రూ.5 వేలు, ఇంటర్‌లో ఆయా గ్రూపు టాపర్లకు రూ.15 వేలు చొప్పున అందజేస్తారు. జిల్లా స్థాయిలో టాపర్స్‌గా నిలిచిన విద్యార్థులను ఈ నెల 27న జిల్లా కేంద్రంలో సత్కరిస్తారు. పదో తరగతిలో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థులకు రూ.50 వేలు, రెండో స్థానంలో నిలిచిన వారికి రూ.30 వేలు, మూడో స్థానంలో నిలిచిన వారికి రూ.15 వేలు, ఇంటర్‌లో గ్రూపు టాపర్లకు రూ.50 వేలు నగదు అందజేస్తారు. రాష్ట్ర స్థాయిలో టాపర్స్‌కు సన్మాన కార్యక్రమం ఈ నెల 31న విజయవాడలో నిర్వహిస్తారు. పదిలో మొదటి స్థానంలో నిలిచిన వారికి రూ.లక్ష, రెండో స్థానంలో నిలిచిన వారికి రూ.75 వేలు, మూడో స్థానంలో నిలిచిన వారికి రూ.50 వేలు బహుమతి అందజేస్తారు. ఇంటర్మీడియెట్‌లో గ్రూపునకు ఒకరు చొప్పున టాపర్స్‌కు రూ. లక్ష చొప్పున అందజేస్తారు.

## జూన్ నుంచి జగనన్న పాల వెల్లువ

**కలెక్టర్ హిమాన్షు శుక్లా**



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హిమాన్షుశుక్లా

**అమలాపురం రూరల్:** జగనన్న రైతు భరోసాలో భాగంగా జగనన్న పాల వెల్లువ ఇప్పటికే కొన్ని జిల్లాల్లో ప్రారంభమైందని, జూన్ నెలలో కోనసీమలో ప్రారంభించే విధంగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసినట్లు కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పశుసంవర్ధక, సహకార శాఖ డీఆర్‌డీఏకు చెందిన వివిధ విభాగాల అధికారులతో జగనన్న పాల వెల్లువ నిర్వహణపై సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ బల్క్ మిల్క్ కేంద్రాలతో పాటు ఆటోమేటెడ్ మిల్క్ కలెక్షన్ యూనిట్లు ప్రారంభించే విధంగా ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. కోనసీమ జిల్లాలోని పాడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలనే ఉద్దేశంతో పాటు దళారీల దోపిడీ వ్యవస్థను అరికట్టడం, ప్రైవేట్ డెయిరీల పెత్తనం నివారించడానికి జగనన్న పాల వెల్లువ కేంద్రాలు దోహదపడతాయన్నారు. జిల్లాలో 147 బల్క్‌మిల్క్ కలెక్షన్ యూనిట్లు ,157 ఆటోమేటెడ్ మిల్క్ కలెక్షన్ యూనిట్ల స్థాపన లక్ష్యమన్నారు. జిల్లాలో రోజుకు 91 వేల లీటర్ల పాల సేకరించాలని అనుకుంటున్నామని, వీటిని ప్రభుత్వపరంగా నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేస్తే పాడి రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. పాల సేకరణలో రాష్ట్ర ప్రభుత్వం అమూల్ సంస్థతో ఒప్పందంలో భాగంగా ఆ సంస్థ ప్రతినిధులు ఆయా గ్రామాలను సందర్శించి తుది నిర్ణయం తీసుకుంటారన్నారు. పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ ఎ.జైపాల్ జగనన్న పాలవెల్లువ విజయవంతం అయ్యే విధంగా కమిటీల నియామకం, డీఆర్‌డీఏకు చెందిన మహిళ గ్రూపులో అవగాహన కల్పించడం లాంటి అంశాలపై మాట్లాడారు.

**తీర ప్రాంత భద్రతపై జాగత్త**

జిల్లా తీర ప్రాంతంలో భద్రత విషయంలో జాగ్రత్తలు పాటించాలని కోస్టల్ సెక్యూరిటీస్ కమిటీ చైర్మన్ అయిన కలెక్టర్ శుక్లా అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నిషేధం కొనసాగుతున్న కారణంగా చేపల వేటకు పడవలను అనుమతించరాదని మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ షేక్ లాల్ మొహమ్మద్‌ను ఆదేశించారు. దేశీయ, విదేశీ పడవల సంచార సమయంలో రిలయన్స్, ఓఎన్‌జీసీ లాంటి సంస్థలతో సమన్వయం చేసుకోవాలన్నారు. ఏ గుర్తింపు కార్డు లేకుండా సముద్రంలో చేపల వేటకు వెళ్లకుండా నియంత్రణ అధికారులు పర్యవేక్షించాలన్నారు. ఎస్పీ ఎస్. శ్రీధర్ మాట్లాడుతూ మెరైన్ పోలీస్ స్టేషన్ విభాగం బలోపేతం అయ్యేవిధంగా మత్స్యకారులతో కమిటీలు వేసి ఇతర శాఖలతో సమన్వయం చేసుకొనేలా చర్యలు చేపడతామని తెలిపారు. డీఆర్ఓ సీహెచ్ సత్తిబాబు మెరైన్ పోలీస్ స్టేషన్ అధికారులు, నేవీ, కస్టమ్స్, ఫిషరీస్, ఇంటిలిజెన్స్ అధికారులు పాల్గొన్నారు.

## క్లుప్తంగా

### బంగారు గొలుసు చోరీ చేసిన హిజ్రాలు

కాజులూరు: ద్వారపూడి, యానాం రహదారిలో హిజ్రాలు వాహనదారుడిని అడ్డగించి మూడు కాసుల బంగారం గొలుసును దొంగిలించారు. వివరాల్లోకి వెళితే.. ఉప్పుమిల్లికి చెందిన టేకుమూడి నాగరాజు మంగళవారం తన బైక్‌పై ద్రాక్షారామ పెళ్లికి వెళ్లి ఇంటికి తిరిగి వస్తున్నారు. ఉప్పుమిల్లి, కుయ్యేరు గ్రామాల మధ్యలో ఆరుగురు హిజ్రాలు నాగరాజుని అడ్డగించి డబ్బులు డిమాండ్ చేశారు. రూ.10 ఇవ్వగా సరిపోవంటూ అతని జేబులోని సెల్‌ఫోన్ తీసుకుని అసభ్యంగా ప్రవర్తించటంతో నాగరాజు వారికి రూ.100 చెల్లించి అక్కడి నుంచి కొంచెం ముందుకు వచ్చారు. ఆపై తన మెడలో ఉన్న మూడు కాసుల బంగారు గొలుసు చోరీకి గురైనట్టు గమనించి వెంటనే వెనుకకు వెళ్లి చూడగా, అప్పటికే హిజ్రాలు అక్క డి నుంచి ఉడాయించారు. హిజ్రాలు తన మెడలో బంగారు గొలుసు దొంగిలించారని నాగరాజు గొల్లపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

### మహానాడులో ఎన్నికల మ్యానిఫెస్టో ప్రకటన

సాక్షి, రాజమహేంద్రవరం: రాజమహేంద్రవరంలో నిర్వహించే మహానాడులో వచ్చే ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రధానాంశాలను టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ప్రకటిస్తారని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజారపు అచ్చెన్నాయుడు చెప్పారు. బుధవారం శుభమస్తులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విజయదశమికి సమగ్రమైన మ్యానిఫెస్టో విడుదల చేస్తామన్నారు. 26వ తేదీన చంద్రబాబు రాజమహేంద్రవరం చేరుకుంటారని, ఆరోజు పొలిట్‌బ్యూరో సమావేశం జరుగుతుందన్నారు. మహానాడులో ప్రవేశ పెట్టే 15 తీర్మానాలు ఆమోదిస్తామని తెలిపారు. 27న 15 వేల మంది ప్రతినిధులతో సభ నిర్వహిస్తామన్నారు.

# లక్ష్యసాధనలో పట్టునాయక్

- సివిల్స్ పరీక్షా ఫలితాల్లో 33వ ర్యాంకు తెచ్చుకున్న తరుణ్ పట్నాయక్
- చిన్నతనం నుంచే ఐఐటీ, ఐఏఎస్ ధ్యేయం

అల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): పట్టుదల, ప్రణాళిక ఉంటే ఏదైనా సాధించవచ్చునని తరుణ్ పట్నాయక్ నిరూపించాడు. తొలి ప్రయత్నంలో సివిల్స్‌లో 99వ ర్యాంకు సాధించి ఉద్యోగం పొందినా దాంతో సంతృప్తి పడకుండా రెండోసారి పట్టుదలగా ప్రయత్నించి 33వ ర్యాంకు సాధించి ఐఏఎస్‌గా తన కలను సాకారం చేసుకున్నాడు. సామాన్య మధ్య తరగతి కుటుంబంలో పుట్టి పాఠశాల స్థాయి నుంచి రాణిస్తూ ఐఏఎస్‌కు ఎంపికయ్యాడు. తాజాగా ప్రకటించిన ఫలితాల్లో 33వ ర్యాంకు సాధించాడీ రాజమహేంద్రవరం యువకుడు.

**స్వశక్తితో.. పక్కా ప్రణాళికతో..**

చదువులో రాణిస్తూ..గౌహతి ఐఐటీలో మెకానికల్ ఇంజినీరింగ్ పూర్తిచేసి, కోచింగ్ సెంటర్లను ఆశ్రయించకుండా స్వశక్తితో పక్కా ప్రణాళికతో చదువుకున్నాడు. రాజమహేంద్రవరం మోడల్ కాలనీకి చెందిన తరుణ్ పట్నాయక్ తండ్రి రవికుమార్ పట్నాయక్ ఎల్ఐసీ రాజమహేంద్రవరం రూరల్ బ్రాంచిలో క్లర్క్‌గా పనిచేస్తున్నారు. తల్లి శారదారాజ్యలక్ష్మి పట్నాయక్ గృహిణి. ఏకైక సంతానమైన తరుణ్ పట్నాయక్‌ను చిన్నతనం నుంచే అతను ఏ లక్ష్యం వైపు అడుగు వేసినా తల్లిదండ్రులు ప్రోత్సహించారు. దీంతో తరుణ్ ఐఐటీ చదివి ఐఏఎస్ కావాలన్న తన లక్ష్యాన్ని సాధించగలిగాడు. 1999 జనవరి 12వ తేదీన జన్మించిన తరుణ్ పట్నాయక్ ఒకటి నుంచి ఐదవ తరగతి వరకు జస్వర్ స్కూల్లోను, 6వ నుంచి 10వ తరగతి వరకు కేకేఆర్ గౌతమ్‌స్కూల్లో, ఇంటర్ శ్రీచైతన్యలోను, గౌహతిలో ఐఐటీలో మెకానికల్ ఇంజినీరింగ్ 2020లో పూర్తి చేశాడు. అప్పటి నుంచి కోచింగ్ సెంటర్లను ఆశ్రయించకుండా సివిల్స్ స్వయంశక్తితో చదివాడు. గంటల తరబడి కాకుండా సిలబస్ ప్రకారం చదవడంతో పాటు ప్రాక్టీస్ చేసేవాడు. 2021 సివిల్స్ తుది ఫలితాల్లో 99వ ర్యాంకు సాధించి సిమ్లాలోని ఇండియన్ ఆడిట్ అండ్ అకౌంట్‌లో ట్రైనింగ్ ఆఫీసర్‌గా పనిచేస్తున్నాడు. అక్కడితో ఆగకుండా మళ్లీ తన లక్ష్యాన్ని సాధించేందుకు 2022 సివిల్స్‌కు మరింతగా కష్టపడి చదవడంతో పాటు ప్రాక్టీస్ చేయడంతో తుదిఫలితాల్లో 33వర్యాంకు సాధించి తన ఐఏఎస్ కలను సాకారం చేసుకున్నాడు.



తరుణ్ పట్నాయక్, 33వ ర్యాంకు, సివిల్స్

**జక్కంపూడి అభినందనలు**

సివిల్స్ 33వ ర్యాంకు సాధించిన తరుణ పటాన్నయక్‌కు రాజానగరం ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజమహేంద్రవరానికి ఎంతో ఘన చరిత్ర ఉందని, వివిధ రంగాల్లో ఎందరు ప్రముఖులు ఉన్నారని, తరుణ్ పట్నాయక్ సివిల్స్‌లో 33వ ర్యాంకు సాధించి ఆ కీర్తి మరింత పెంచాడని అన్నారు. తరుణ్ తండ్రి రవికుమార్ పట్నాయక్ శ్రీ జక్కంపూడి రామ్మోహన్ రావు ఫౌండేషన్ ట్రస్టీ సభ్యులుగా విశేషమైన సేవలందిస్తున్నారని రాజా ప్రశంసించారు.

**చాలా ఆనందంగా ఉంది**

నా కుమారుడు తరుణ్ పట్నాయక్ సివిల్స్‌లో 33వ ర్యాంకు సాధించడం ఆనందంగా ఉంది. అతి సామాన్య కుటుంబంలో నుంచి వచ్చిన నేను ఎల్ఐసీలో క్లర్క్‌గా పనిచేస్తూ కుమారుడిని చదివించా. తరుణ్ చిన్నతనం నుంచే ఐఐటీ చదివి ఐఏఎస్ కావాలన్నదే లక్ష్యంగా పెట్టుకున్నాడు. తన లక్ష్యాన్ని తల్లిదండ్రులుగా ప్రోత్సహించాం. తొలివిడతలో రాకపోయినా రెండో విడతలో ఐఏఎస్ సాధించడంతో మా సంతోషానికి అవధులు లేవు.

–రవికుమార్ పట్నాయక్, తరుణ్ తండ్రి, రాజమహేంద్రవరం



తల్లిదండ్రులు శారదా రాజ్యలక్ష్మి, రవికుమార్ పట్నాయక్‌తో తరుణ్ పట్నాయక్

**సిలబస్ ప్రకారం చదివా...**

గంటల తరబడి కాకుండా సిలబస్‌ను డివైడ్ చేసుకుని చదివాను. చదవడంతోపాటు ప్రాక్టీస్ ఎక్కువగా చేశాను. తొలివిడతలో ఆరు మార్కుల తేడాలో 99వ ర్యాంకు సాధించి ఐఏఎస్ సాధించలేకపోయా. ఈసారి ఎలాగైనా ఐఏఎస్ సాధించాలన్న లక్ష్యంతో పక్కా ప్రణాళికతో చదవడంతో పాటు, ప్రాక్టీస్ చేయడంతో 33వ ర్యాంకు సాధించి ఐఏఎస్ కావడం చాలా ఆనందంగా ఉంది. ఐఏఎస్ కావడానికి తల్లిదండ్రులు ఇచ్చిన ప్రోత్సాహం మరువలేనిది. సిలబస్‌ను ఇష్టపడి చదవడంతో పాటు, ప్రాక్టీస్ చేస్తే ప్రతి ఒక్కరూ తమ లక్ష్యాన్ని సాధించవచ్చు. ఐఏఎస్ కావడంతో ప్రజలకు సేవచేసే అవకాశం దక్కింది.

– తరుణ్ పట్నాయక్, 33వ ర్యాంకు, సివిల్స్, రాజమహేంద్రవరం

## ఐదో ప్రయత్నంలో రాణించిన శ్రీలక్ష్మీరమణి

- 583వ ర్యాంకు సాధించిన యువతి
- పలువురి అభినందన

మామిడికుదురు: ఈదరాడకు చెందిన యర్రంశెట్టి ఉమాశ్రీలక్ష్మీరమణి మంగళవారం విడుదలైన సివిల్ సర్వీసు (యూపీఎస్సీ) పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చింది. ఆమె ఆల్ ఇండియా స్థాయిలో 583వ ర్యాంకు సాధించింది. ఈదరాడకు చెందిన శ్రీలక్ష్మీ రమణి ప్రాథమిక విద్యను మామిడికుదురులో పూర్తి చేసింది. రాజోలు మండలం బి.సావరం స్కూల్‌లో ఉన్నత విద్యను పూర్తి చేసింది. అనంతరం నూజివీడు ట్రిపుల్ ఐటీలో చదువుకుంటూ క్యాంపస్ సెలెక్షన్స్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా ఉద్యోగం పొందింది. ఒక ఏడాది పాటు ఉద్యోగం చేసిన తర్వాత జాబ్‌కు రాజీనామా చేసి ఐఏఎస్‌కు ప్రిపేర్ అయ్యింది. అయిదో ప్రయత్నంలో శ్రీలక్ష్మీ రమణి అనుకున్న లక్ష్యాన్ని సాధించింది. శ్రీలక్ష్మీరమణి తండ్రి యర్రంశెట్టి కాశీవిశ్వేశ్వర రావు కొబ్బరి కాయల వ్యాపారి. తల్లి భవాని గృహిణి, సోదరుడు నవీన్ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా ఉద్యోగం చేస్తున్నాడు. ప్రస్తుతం వీరి కుటుంబం వ్యాపార రీత్యా కర్నాటక రాష్ట్రంలోని బీదర్ జిల్లా బాల్కీలో ఉంటున్నారు. ఈ సందర్భంగా శ్రీలక్ష్మీ రమణి మాట్లాడుతూ చిన్నప్పటి నుంచి ఐఏఎస్ కావాలన్న లక్ష్యంతో ఎంతో కష్టపడి చదువుకున్నానని చెప్పింది. తన ప్రయత్నం ఫలించి జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకు సాధించడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొంది. ఈ ప్రయత్నంలో తన కుటుంబ సభ్యులు తనకు ఎంతో అండగా నిలిచి, తనను వెన్నంటి ప్రోత్సహించారని చెప్పింది. జాతీయ స్థాయిలో ప్రతిభ చూపిన శ్రీలక్ష్మీరమణిని ఈ సందర్భంగా స్థానికులు ఫోన్‌లో అభినందించారు.



## యానాం మున్సిపల్ కమిషనర్ గోయల్‌కు 71వ ర్యాంకు

**25 ఏళ్ల వయసులోనే ఐఏఎస్ సాధన**

యానాం: యానాం మున్సిపల్ కమిషనర్ ద్విజ్ గోయల్ యూపీఎస్సీ నిర్వహించిన సివిల్ సర్వీసెస్ మెయిన్స్ పరీక్షలో 71వ ర్యాంకు సాధించారు. మంగళవారం యూపీఎస్సీ విడుదల చేసిన ఫలితాల్లో ఆయనకు మెరుగైన రెండంకెల ర్యాంకు రావడంతో స్థానిక మున్సిపల్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. గోయల్ సొంత పట్టణం ఉత్తరప్రదేశ్‌లోని మీరట్. ఆయన మధ్యప్రదేశ్‌లోని బోపాల్‌లో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ)లో ఇంజినీరింగ్ పూర్తిచేశారు. అనంతరం గురుగ్రామ్‌లో హీరో మోటార్స్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేశారు. ఐఏఎస్ అవ్వాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకుని 2022లో సివిల్ సర్వీసెస్ రాయగా పుదుచ్చేరి సివిల్ సర్వీసెస్ (పీసీఎస్)కేడర్‌కు ఎంపికయ్యారు. రెండు నెలల క్రితం ఆయన యానాం మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు తీసుకున్నారు. అనంతరం రెండో ప్రయత్నంలో సివిల్ సర్వీసెస్ పరీక్షరాయగా 71వ ర్యాంకును సాధించారు. గోయల్ తల్లి మీరట్‌లో టీచర్‌గా పనిచేస్తున్నారు. చిన్నతనంలో తండ్రి చనిపోగా తల్లి ఈయనను లక్ష్యసాధన వైపు నడిపించారు. ఆయన తమ్ముడు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నారు. ద్విజ్‌గోయల్‌ను ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్‌అశోక్, పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రతినిధి మల్లాడి కృష్ణారావు, ఆర్ఏఓ మునిస్వామి అభినందించారు.



ద్విజ్‌గోయల్

కెనరా బ్యాంక్ | రాజానగరం బ్రాంచ్ (6182) తూర్పుగోదావరి జిల్లా. ఫోన్: 0883[illegible]

సీల్డ్ టెండర్/బహిరంగ వేలం ద్వారా వాహనము వేలం

| ఆస్తి వివరములు | రిజర్వు ధర |
|---|---|
| MARUTHI SWIFT VXI, 2018 MODEL Vehicle No: AO05EK1629, ENGINE NO: 359032, CHASIS NO: 282490 | రూ.4.40,000/- |
| | ధరావత్తు: రూ.44,000/- |

ఋణగ్రహీత: పి. శ్రీనివాసరావు, తేది 22-05-2023 నాటికి బకాయి: రూ. 1,83,930.91

వాహనం తనిఖీ కొరకు తేది 30-05-2023, సా॥ 5.00 గం.ల లోపు బ్యాంక్ పనిదినములలో సంప్రదించవలెను. వేలము తేదీ, సమయము: 31.05.2023 ఉ॥ 11.30 గం॥లకు (టెండర్లు తేది 30.05.2023, సా॥ 4:00 గం॥ల వరకు స్వీకరించబడును). ● ధరావత్తు డ్రాఫ్ట్ "కెనరా బ్యాంక్, రాజానగరం బ్రాంచ్" పేరున తీయవలెను. లేదా "కెనరా బ్యాంక్, రాజానగరం బ్రాంచ్ వారి A/c No.209272434, IFSC Code:CNRB0006182" ద్వారా జమచేయవలెను. ● "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే" పద్ధతిలో విక్రయించబడును. ● బ్యాంకు సంతృప్తి మేరకు కె.వై.సి. డాక్యుమెంట్ తప్పనిసరిగా సమర్పించవలెను. ● వేలం రద్దు చేయుటకు / వాయిదా వేయుటకు బ్యాంక్ వారికి సర్వ హక్కులు కలవు.

తేది: 22-05-2023 సం/- బ్రాంచ్ మేనేజర్

# బదిలీలకు వేళాయె

- షెడ్యూల్ విడుదల చేసిన ప్రభుత్వం
- నేటి నుంచి దరఖాస్తుకు అవకాశం

రాయవరం: రెండేళ్లుగా ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న బదిలీలు పాఠశాలల పునఃప్రారంభించేలోగా నిర్వహించేందుకు విద్యాశాఖ చర్యలు చేపడుతోంది. బదిలీల జీవో 47ను ఈ నెల 21న విడుదల చేయగా, 22న షెడ్యూల్ విడుదల చేశారు. గతేడాది డిసెంబర్ 10న బదిలీలకు జీవో 187ను విడుదల చేశారు. న్యాయపరమైన వివాదాలతో ప్రక్రియ ముందుకు సాగలేదు. దీంతో ప్రభుత్వం జీవో 187ను ఉప సంహరించుకుంది. ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు జరిపి తిరిగి బదిలీ జీవోను విడుదల చేసింది. 2020లో బదిలీ షెడ్యూల్ ఇవ్వగా, 2021లో జనవరిలో బదిలీలకు నోచుకున్న ఉపాధ్యాయులు బదిలీ పోస్టుల్లో చేరారు. ఈసారి కూడా వెబ్ కౌన్సెలింగ్ ద్వారా బదిలీలు చేపడుతున్నారు.

**ఈ నెలాఖరు వరకు ఉన్న ఖాళీలు** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రాతిపదికన బదిలీలు నిర్వహిస్తారు. ఎయిడెడ్ నుంచి ప్రభుత్వ, జెడ్పీ పాఠశాలల్లో చేరిన ఉపాధ్యాయులు కూడా బదిలీలు కోరుకునే అవకాశముంది. బదిలీల్లో భాగంగా ప్రభుత్వం క్లియర్ వెకెన్సీ పొజిషన్‌ను చూపాల్సి ఉంటుంది. ఆయా పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను బదిలీ కోరుకునే ఉపాధ్యాయులకు ముందుగా డిస్‌ప్లే చేస్తారు. ఈ ఏడాది మే నెలాఖరు వరకు ఉన్న అన్ని ఖాళీలను బదిలీల్లో చూపిస్తారు. 2018 నవంబరు 18కి ముందు పాఠశాలల్లో చేరిన జీహెచ్ఎంలకు ఐదేళ్లు అదే పాఠశాలల్లో విద్యా సంవత్సరాలు పూర్తవుతున్నందున తప్పనిసరిగా బదిలీ కావాల్సి ఉంది. 2015 నవంబరు 18కి ముందు పాఠశాలల్లో చేరిన ఉపాధ్యాయులు అందరికీ 8 విద్యా సంవత్సరాలు పూర్తవుతున్నందున తప్పనిసరిగా బదిలీ కావాల్సి ఉంది. 2025 మే నెలాఖరు లోపు పదవీ విరమణ చేసే ఉపాధ్యాయులు కోరుకుంటే తప్ప బదిలీ చేపట్టరు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో అన్ని క్యాడర్లకు చెందిన సుమారు 18వేల మంది వరకు ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారు.

**ముఖ్యమైన తేదీలు** : 26వ తేదీ వరకు బదిలీలకు దరఖాస్తు చేసుకోవాలి. 27వ తేదీ వరకు పరిశీలిస్తారు. 28, 29 తేదీల్లో ప్రొవిజినల్ సీనియారిటీ జాబితాను డిస్‌ప్లే చేస్తారు. 30న అభ్యంతరాలను వ్యక్తం చేసుకోవాలి. ఈ నెల 31, జూన్ 1వ తేదీల్లో బదిలీ దరఖాస్తులపై వచ్చిన అభ్యంతరాలను పరిష్కరిస్తారు. జూన్ 2, 3 తేదీల్లో బదిలీకి దరఖాస్తు చేసుకున్న ఉపాధ్యాయులకు వారికి వచ్చిన పాయింట్లతో ఫైనల్ సీనియారిటీ జాబితాను ప్రదర్శిస్తారు. జూన్ 4న జిల్లాలో ఉన్న ఖాళీలను ప్రదర్శిస్తారు. జూన్ 5, 6 తేదీల్లో బదిలీ కోరుకున్న జీహెచ్ఎంలు ఆన్‌లైన్‌లో వెబ్ ఆప్షన్ ఇచ్చుకోవాలి. జూన్ 5,6,7 తేదీల్లో స్కూల్ అసిస్టెంట్లు, జూన్ 5–8 తేదీల్లో ఎస్‌జీటీలు వెబ్ ఆప్షన్స్ ఇచ్చుకుంటారు. జూన్9న జీహెచ్ఎం, ఎస్ఏ, జూన్9 నుంచి 11 వరకు ఎస్‌జీటీల జనరేట్ అయిన బదిలీ ఉత్తర్వులు డౌన్ లోడ్ చేసుకోవాల్సి ఉంటుంది.

## దేవాలయ ఉద్యోగుల బదిలీలకు రంగం సిద్ధం

- ఐదేళ్లు ఒకేచోట పనిచేసిన సిబ్బందికి తప్పనిసరి
- అన్నవరం దేవస్థానంలో 17 మంది

అన్నవరం: రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ బదిలీలపై బ్యాన్ ఎత్తివేస్తూ ఆదేశాలు ఇవ్వడంతో దేవదాయ, ధర్మాదాయశాఖలో కూడా ఉద్యోగుల బదిలీలలకు రంగం సిద్ధమైంది. ఇందులో భాగంగా ప్రముఖ దేవస్థానాల ఉద్యోగులను బదిలీ చేయాలని కమిషనర్ ఎస్.సత్యనారాయణ ఆదేశాలు జారీ చేశారు. ఒకే దేవస్థానంలో ఐదేళ్లు అంతకు మించి పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ నుంచి ఏఈఓ క్యాడర్ వరకు గల ఉద్యోగులను బదిలీ చేయాలని ఆదేశించారు. దీంతో ఆయా దేవస్థానాలలో ఆ మేరకు బదిలీ అయ్యే ఉద్యోగుల జాబితాలను తయారు చేసే పనిలో అక్కడ అధికారులు నిమగ్నమై ఉన్నారు. కాకినాడ జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీవీర వేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో తాజాగా 17 మంది ఉద్యోగులను ఇక్కడ నుంచి బదిలీ చేయాలని నివేదిక తయారు చేసి దేవదాయ, ధర్మాదాయశాఖ కమిషనర్ కార్యాలయానికి పంపించారు. మరో రెండు మూడు రోజుల్లో బదిలీ ఉత్తర్వులు రానున్నాయని అధికారులు తెలిపారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

**REAL ESTATE**
■ రాజమండ్రి పరిసర ప్రాంతాలలో స్థలాలు, ఇల్లు, ఫ్లాట్స్ తక్కువ ధరలో. Housing Loan సదుపాయం కలదు. Cont: 83418 54747, 96663 79497 [R-1199354]

**PLOT FOR SALE**
■ కాకినాడ భానుగుడి, 80 అ॥లు మిలటరీ రోడ్డులో దక్షిణం, స్మార్ట్ సిటీ 80 అ॥లు E/F కమర్షియల్ స్థలములు అమ్మకం. సురేష్‌నగర్, వాకలపూడి, ఉప్పాడ బీచ్‌రోడ్‌లో DTCP స్థలములు కలవు. సంప్ర: పి.ఎ.స్వామి, 98481 07949 [R-28]

**FLAT FOR SALE**
■ రాజమండ్రి సిటిలో 2BHK అపార్టుమెంట్లో 54 గల ఫ్లాట్ 30% డిస్కౌంట్‌తో అమ్మకానికి కలదు. సంప్రదించండి: 7013352810. [C-784743]

**SITE FOR SALE**
■ దివాన్ చెరువు అంబికా ఎక్లేవ్‌నందు M.F. Convention Hall ఎదురుగా 40 అడుగుల రోడ్డు చేర్చి నార్త్ ఈస్ట్ కార్నర్ సైట్ అమ్మబడును. కొలతలు 83'X 55' (507 చ॥గ॥) Sq yard Rs. 20,000/- Contact : 94401 76274 [R-1199356]

**LAND FOR SALE**
■ కాకినాడ సిటీ,న్యూ హైవే to అమలాపురం చీడిగ గ్రామం నందు East Facing గల 1/2 Acre Land అమ్మకమునకు కలదు. సంప్ర: 9989605600 [G-785830]

Services

■ బంగారము బ్యాంకులలో, ప్రైవేట్, ఫైనాన్స్‌లలో తనఖాలలో ఉన్నవి మాత్రమే విడిపించి కొనబడును. వేలంలో ఉన్న బంగారం విడిపించి తక్కువ గడువు తోటి తనఖా ఇవ్వబడును. ✆ : 73966 71666 S [R-5870]

తాజా వార్తల కోసం లాగాన్ అవ్వండి www.sakshi.com

**BUSINESS OFFER**
■ ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు మంచి కమ్యూనికేషన్ స్కిల్స్ కలిగిన వారు Agents గా కావలెను. ఫోన్ : 9034424384. [H-797632]

**GOLD FINANCE**
■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299 [B-2350]
■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999 [B-781973]

**CHANGE OF NAME**
■ I Yelugubanti Veera Venkata Sandeep Kumar S/o Kanaka Durga Rao, R/o D.No : 9-1, Gokavaram (Village & Mandal), East Godavari, A.P. Have changed my father name from Durga Prasad to Kanaka Durga Rao For All Purposes. [HA-919]

Wanted

■ RJY క్రైస్తవ చిల్డ్రన్ హాస్టల్‌లో ఉండి వార్డెన్‌గా పనిచేయుటకు ఇంటర్ / డిగ్రీ. స్త్రీలు & వంటవారు కావలెను. మంచి జీతం, రూమ్ + ఫుడ్ 79899 93538 [R-5873]
■ ఫ్రాంచైజ్ ఆఫర్ (పెట్టుబడి లేదు) మా సంస్థను మీజిల్లాలోఅభివృద్ధి చేయగలిగేవారు కావలెను. Mega Group Man Power & Security. Conact 70326 10569, 70931 25169. [NA-5620]
■ ప్రముఖ బ్యాంక్‌లో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జనరల్ షిఫ్ట్, 26 Days, Sal+PF, ESI+Incentives. ప్రదేశం: జగ్గంపేట, పెద్దాపురం, మల్కిపురం. ✆ 94948 28689 [B-168]
■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా రోజుకు 50 మెసేజ్‌లు పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. మీ అడ్రస్ వాట్సాప్ చేయండి. వివరాలకు కాల్ చేయండి. 95736 33520, 90596 33520. [M-1221302]

■ సంపన్నుల ఇళ్ల వద్దే ఉంటూ వృద్ధులను, బెడ్ పేషెంట్స్‌ను చూసుకొనుటకు M/F కేర్ టేకర్స్, ఆయాలు, నర్సులు కావలెను. శాలరీ:14-20K, వసతి + భోజనం, VJA ✆ 94942 25282, 72070 72559 [B-085]
■ ప్రముఖ కంపెనీ నందు మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్ టైమ్/ఫుల్‌టైమ్ పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలయును. జీతం: 15000+ ఇన్సెంటివ్స్, ఫ్రీ బుక్‌లెట్ కొరకు 8341371684 [G-786345]
■ మా కంపెనీ LED బల్బులు మీ ఇంటివద్దనే ఉండి ఫిట్‌చేసి ఇవ్వడం ద్వారా నెలకి 15,000– 20,000/– వరకు సంపాదించండి. వివరాలకై సంప్ర: 9000408325 [G-786353]
■ జగ్గంపేట బ్రాంచ్‌కి Smart TV & Music System Door Delivery & Cash Collection Executive కావలెను, 2 వీలర్ తప్పనిసరి Daily Income, Petrol + Food ఇవ్వబడును. 85559 28893, 93471 22012. [T-1201328]
■ కాకినాడ మరియు పరిసర ప్రాంతంలో పనిచేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్ మరియు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 8500 498 115, 94913 46989 [H-1154795]
■ డైరెక్ట్ జాబ్ 18-50 సం.ల మహిళలు/మా కంపెనీ కొరకు వెంటనే కావలెను. ఉచిత వసతి+భోజనం+ జీతం: 16000-30000 వేల వరకు. స్పాట్ జాయినింగ్. ఫోన్: 7799087387. [H-781493]
■ హరేకృష్ణ హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం, జీ: 16K–18K విజయవాడ. ఫోన్: 9640528899, 9640648899 [HA-206]
■ VIP's ఇంట్లో పేషెంట్‌ని చూసుకోడానికి స్త్రీలు/పురుషులు అర్జెంటుగా కావలెను.ఆయా,వార్డ్ బాయ్స్ ,నర్సులు, వంటవారు, RMP. Dr. Q5th- డిగ్రీ, 10-30వేలు జీతం. భో+రూం ఫ్రీ. Hyd. 7995374999 [HA-208]
■ హైదరాబాదులో ఇంటి పని చేయుటకు (30–50 సం॥లు) గల ఏ బాదర బంధీ లేని ఆడవారు కావలెను. వసతి ఇవ్వబడును. ఆకర్షణీయమైన జీతం. భార్య భర్తలు అయినచో భర్తకు కార్ డ్రైవింగ్ వచ్చి ఉండవలెను. సెల్ : 9121 37 9595 [R-5876]

**గమనిక**
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## 25 నుంచి పాలిసెట్ కౌన్సెలింగ్

- బొమ్మూరులో జీఎంఆర్ పాలిటెక్నిక్‌లో హెల్ప్‌లైన్ కేంద్రం ఏర్పాటు
- షెడ్యూల్ విడుదల చేసిన ప్రభుత్వం

రాజమహేంద్రవరం రూరల్: పాలిసెట్ కౌన్సెలింగ్‌కు ప్రభుత్వం సన్నాహాలు ప్రారంభించింది. పాలిసెట్-2023 వెబ్ కౌన్సెలింగ్ ప్రక్రియకు అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు. ఈ నెల 25 నుంచి జూన్ ఒకటో తేదీ వరకు విద్యార్థులు ఆన్‌లైన్‌లో ప్రాసెసింగ్ ఫీజును చెల్లించాలని బొమ్మూరు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జీఎంఆర్ పాలిటెక్నికల్ కళాశాల ప్రిన్సిపాల్, పాలిసెట్ కన్వీనర్ వి.నాగేశ్వరరావు తెలిపారు. ఈ నెల 29 నుంచి జూన్ ఐదవ తేదీ వరకు ధ్రువపత్రాల పరిశీలన, జూన్ ఒకటి నుంచి 6వ తేదీ లోగా ఆప్షన్ల నమోదు, 7వ తేదీన మార్పులకు అవకాశం, 9వ తేదీన సీట్ల కేటాయింపు జరుగుతుందని, 15వ తేదీ నుంచి పాలిటెక్నిక్ క్లాస్లులు ప్రారంభమవుతాయన్నారు. ధ్రువీకరణ పత్రాల పరిశీలనకు హెల్ప్‌లైన్ సెంటర్ బొమ్మూరులోని జీఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాలకు హాజరుకావాలని ప్రిన్సిపాల్, పాలిసెట్ కన్వీనర్ నాగేశ్వరరావు తెలిపారు.

**ఆప్షన్ల నమోదు తేదీలు ఇవే...**

| తేదీ | ర్యాంకు |
|---|---|
| జూన్ 1,2 | 1 నుంచి 50,000 వరకు |
| జూన్ 3,4 | 50,001 నుంచి 90,000 వరకు |
| జూన్ 5,6 | 90,001 నుంచి చివరి ర్యాంకు వరకు |
| జూన్ 7 | 1 నుంచి చివరి ర్యాంకు వరకు |

ఆప్షన్లను మార్చుకోవచ్చు.

**ధ్రువీకరణ పత్రాల పరిశీలన షెడ్యూల్ ఇదీ...**

| తేదీ | ర్యాంకు |
|---|---|
| మే 29 | 1 నుంచి 12,000 వరకు |
| మే 30 | 12,001 నుంచి 27,000 వరకు |
| మే 31 | 27,001 నుంచి 43,000 వరకు |
| జూన్ 1 | 43,001 నుంచి 59,000 వరకు |
| జూన్ 2 | 59,001 నుంచి 75,000 వరకు |
| జూన్ 3 | 75,001 నుంచి 92,000 వరకు |
| జూన్ 4 | 92,001 నుంచి 1,08,000 వరకు |
| జూన్ 5 | 1,08,001 నుంచి చివరి ర్యాంకు వరకు |

**ధ్రువీకరణ పత్రాల పరిశీలనకు తీసుకురావాల్సినవి ఇవే..**

- కౌన్సెలింగ్ ఫీజు కింద ఓసీ,బీసీ అభ్యర్థులు రూ. 700, ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులు రూ.200 చెల్లించాలి.
- విద్యార్థుల పాలిసెట్ ర్యాంకు కార్డు, హాల్ టికెట్, పదో తరగతి మార్కుల మెమో, నాలుగో తరగతి నుంచి పదోతరగతి వరకు స్టడీ సర్టిఫికెట్ బదిలీ ధ్రువీకరణ పత్రం, 2023 జనవరి తరువాత జారీ చేసిన ఆదాయ, కుల, ధ్రువీకరణ పత్రాలు, స్టడీ సర్టిఫికెట్ లేని విద్యార్థులు పదేళ్ల నివాస ధ్రువీకరణ పత్రం తీసుకురావాలి.
- ఆదాయ ధ్రువీకరణ పత్రం తండ్రి, తల్లి పేరు మీద ఉండాలి.
- కుల ధ్రువీకరణ పత్రం విద్యార్థి పేరుపై ఉండాలి.
- విద్యార్థులు హెల్ప్‌లైన్ సెంటర్‌కు వచ్చేటప్పుడు అన్ని ధ్రువీకరణ పత్రాలు మూడు సెట్లు జిరాక్స్ కాపీలతో హాజరుకావాలి.

**ప్రత్యేక కేటగిరి విద్యార్థులకు విజయవాడలో..**

- ప్రత్యేక కేటగిరి విద్యార్థుల ధ్రువీకరణ పత్రాలను విజయవాడలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పరిశీలిస్తారు.
- స్పోర్ట్స్ అండ్ గేమ్స్, ఎన్‌సీసీ కేటగిరి విద్యార్థులకు జూన్ 2న.. 1 నుంచి 40,000 వరకు, జూన్ 3న 40,001 నుంచి 80,000 వరకు, జూన్ 4న 80,001 నుంచి చివరి ర్యాంకు వరకు ధ్రువపత్రాలు పరిశీలిస్తారు.
- జూన్ 5న ఆంగ్లో ఇండియన్స్, స్కౌట్స్ అండ్ గైడ్స్, చైల్డ్ ఆఫ్ ఆర్మ్‌డ్ పర్సన్స్ ధ్రువీకరణ పత్రాలు పరిశీలిస్తారు.

## ఓపెన్ స్కూల్ సప్లిమెంటరీ షెడ్యూల్ విడుదల

- ఫీజు చెల్లింపునకు అపరాధ రుసుం లేకుండా 25 వరకూ గడువు
- జూన్ 26 నుంచి జూలై 4 వరకూ పరీక్షలు

రాయవరం: ఏపీ ఓపెన్ స్కూల్ ఫలితాలను సోమవారం విడుదల చేసిన అధికారులు సప్లిమెంటరీ పరీక్షల షెడ్యూల్‌ను కూడా వెంటనే విడుదల చేశారు. ఓపెన్ స్కూల్ పదో తరగతి, ఇంటర్మీడియెట్ పరీక్షల్లో తప్పిన విద్యార్థులకు సప్లిమెంటరీ పరీక్ష ఫీజుల చెల్లింపు, పరీక్ష తేదీలను ప్రకటించారు. అపరాధ రుసుం లేకుండా ఈ నెల 22 నుంచి 25వ తేదీ వరకూ ఫీజు చెల్లించవచ్చు. ఒక్కో సబ్జెక్టుకు రూ.25 అపరాధ రుసుంతో ఈ నెల 26 నుంచి 29వ తేదీ వరకూ చెల్లించవచ్చు. ఒక్కో సబ్జెక్టుకు రూ.50 అపరాధ రుసుంతో ఈ నెల 30, 31 తేదీల్లో చెల్లించవచ్చు. తత్కాల్ విధానంలో ఎస్ఎస్‌సీకి రూ.500, ఇంటర్‌కు రూ.1,000తో జూన్ 1, 2 తేదీల్లో చెల్లించవచ్చు. పదో తరగతి థియరీ ఒక సబ్జెక్టుకు రిజిస్ట్రేషన్ ఫీజు రూ.5, పరీక్ష ఫీజు రూ.95. ఇంటర్ థియరీ ఒక సబ్జెక్టుకు రూ.5 రిజిస్ట్రేషన్ ఫీజు, రూ.145 పరీక్ష ఫీజు. ఇంటర్ ప్రాక్టికల్ ఒక సబ్జెక్టుకు రిజిస్ట్రేషన్ ఫీజు రూ.5, పరీక్ష ఫీజు రూ.95 చెల్లించాలి. ఈ సదుపాయాన్ని ఐదేళ్ల కాలంలో ఒక్కసారి మాత్రమే అభ్యాసకులు వినియోగించుకోవచ్చు.

**ఈ విషయాలు గమనించాలి**

పరీక్ష ఫీజు చెల్లించడానికి 2022-23 విద్యా సంవత్సరంలో ప్రవేశం పొంది, గత ఏడాది ఆగస్ట్ 31 నాటికి ఎస్ఎస్‌సీ అభ్యర్థులు 14 ఏళ్లు, ఇంటర్ అభ్యర్థులు 15 ఏళ్ల వయస్సు నిండి ఉండాలి. ఇంతకు పూర్వం విద్యా సంవత్సరంలో ప్రవేశం పొంది, పరీక్షకు హాజరై తప్పిన వారు, ఇంతకు ముందు విద్యా సంవత్సరాల్లో ప్రవేశం పొంది, ఇంతవరకూ పరీక్షకు హాజరు కాని అభ్యర్థులు అర్హులు. పరీక్ష ఫీజును ఏపీ ఆన్‌లైన్ ద్వారా మాత్రమే చెల్లించాలి. డీడీ/చలానా రూపంలో స్వీకరించరు. ఒకసారి చెల్లించిన పరీక్ష రుసుమును వాపసు ఇవ్వరు. ఆన్‌లైన్ ఫీజు రసీదు భద్రపరచుకోవాలి. ఆ రసీదులో సబ్జెక్టులను సరిచూసుకోవాలి. సరైన సబ్జెక్టులకు ఫీజు చెల్లించకపోతే మరోసారి చెల్లించాల్సి వస్తుంది. దివ్యాంగులు, ఫీజు నుంచి మినహాయింపు పొందిన వారు పరీక్షలు రాసే సబ్జెక్టులను సరి చూసుకోవాలి. ఒక సబ్జెక్టుకు కట్టిన ఫీజును మరో సబ్జెక్టుకు బదలాయించరు. ఫీజు చెల్లించిన సబ్జెక్టుల పరీక్షకు మాత్రమే అనుమతిస్తారు. ఫీజు చెల్లించకుండా హాజరైన పరీక్షలను ముందస్తు నోటీసు లేకుండా రద్దు చేస్తారు. కనీస వయస్సు లేని వారు ఫీజు చెల్లించి, పరీక్షకు హాజరైతే వారి అడ్మిషన్‌ను, పరీక్షలను రద్దు చేస్తారు. ఫీజు చెల్లించడానికి చివరి తేదీని ప్రభుత్వం ఏదైనా కారణంతో సెలవు దినంగా ప్రకటిస్తే.. ఫీజు చెల్లించడానికి ఆ మర్నాడు ఆఖరి రోజు అవుతుంది.

## మెషీన్‌పై నుంచి జారి పడి వ్యక్తి మృతి

ముమ్మిడివరం: వరి కోత మెషీన్ పై నుంచి జారి పడి హెల్పర్‌గా పనిచేస్తున్న వ్యక్తి మృతి చెందాడు. ముమ్మిడివరం శివారు మహిపాల చెరువు 216 జాతీయ రహదారిపై సోమవారం అర్ధరాత్రి ఈ ఘటన చోటు చేసుకుంది. కృష్ణా జిల్లా పామర్రుకు చెందిన శికా సాయిబాబు(38) ఈ ప్రమాదంలో మృతి చెందాడు. వరి కోతలు ముగించుకుని, వ్యాన్‌పై మెషీన్‌ను కృష్ణాజిల్లాకు తరలిస్తుండగా దానిపై కూర్చున్న సాయిబాబు ప్రమాదవశాత్తూ జారి పడి తీవ్రంగా గాయపడ్డాడు. అంబులెన్స్‌లో అమలాపురం ఏరియా ఆసుపత్రికి తరలించగా సాయిబాబా మృతి చెందాడు. ఎస్సై కె.సురేష్‌బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## యువకుడి అదృశ్యంపై కేసు

అంబాజీపేట: భార్యాభర్తల మధ్య మనస్పర్థలు రావడంతో పాటు పెద్దల సమక్షంలో ఆ భర్తను కొట్టడంతో అతడు అదృశ్యమయ్యాడు. ఈ మేర కు కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎ.చైతన్యకుమార్ మంగళవారం తెలిపారు. ఇరుసుమండకు చెందిన కొడమంచలి దుర్గాప్రసాద్ ఆరు నెలల క్రితం అదే గ్రామానికి చెందిన ఓ యువతిని ప్రే మించి పెళ్లి చేసుకున్నాడు. అనంతరం వీరి మధ్య మనస్పర్థలు చోటు చేసుకున్నాయన్నారు. ఈ నెల 21వ తేదీన స్థానిక పెద్దలు ఇరువర్గాలతో సమావే శం నిర్వహించగా యువతి బంధువులు దుర్గాప్రసాద్‌ని కొట్టడంతో తీవ్ర అవమానంగా భావించి అక్కడి నుంచి వెళ్లిపోయాడన్నారు. ఆ రోజు నుంచి తన కుమారుడు కనిపించడం లేదని దుర్గాప్రసాద్ తండ్రి సత్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.